# ఛైర్మన్ గంజాలోకు విప్లవ నివాళులు

**పెరూ** కమ్యూనిస్టు పార్టీకి, పెరూ విప్లవానికి గొప్ప నాయకుడైన ఛైర్మన్ గంజాలో ఈ శకానికి చెందిన గొప్ప వ్యక్తి. ఛైర్మన్ గంజాలో 2021 సెప్టెంబర్ 11న తుదిశ్వాస విడిచారు. మన గొప్ప నాయకుడు, పార్టీలో కార్యదక్షుడు అయిన గంజాలో తన యావజ్జీవితాన్ని పార్టీకి విప్లవానికి అంకితం చేశాడు. ఖైదీగా యుద్ధ ఖైదీగా దశాబ్దాల కాలపు పోరాటం, ప్రతిఘటనల అత్యున్నత యుద్ధ సమయంలోనూ, 'మార్క్సిజం – లెనినిజం – మావోయిజం' 'ప్రజాయుద్ధ' నినాదాల ఎర్రెర్రని పతాకాలను ఆయన సమున్నతంగా నిలిపాడు. విదేశాలలో పనిచేసేవారికోసం రూపొందించిన పత్రిక కమ్యూనిస్టులందరినీ, విప్లవకారులందరినీ, ప్రపంచ మరియు పెరూ దేశ ప్రజలందరినీ అంతులేని విషాదంలో ముంచెత్తింది. మన ప్రజాయుద్ధం అంతిమ విజయం పొందేవరకూ పెరూ విప్లవోద్యమ నిర్దిష్ట పరిస్థితులకు సృజనాత్మకంగా మార్క్సిజం – లెనినిజం – మావోయిజమ్‌లను అన్వయించాలనే గంజాలో ఆలోచనను కొనసాగిస్తామని, సమున్నతంగా నిలుపుతామనే మన వాగ్దానాన్ని పునరుద్ఘాటించుకుందాం.

ప్రస్తుత శకంలో పెరూ విప్లవానికి, ప్రపంచ శ్రామికవర్గ విప్లవానికి ఛైర్మన్ గంజాలో అసమాన ప్రాధాన్యత కలిగిన నాయకుడు. ఛైర్మన్ గంజాలో ఎర్ర సమూహాన్ని ఏర్పరిచి, రివిజనిస్టు పెద్దల పార్టీని, చిన్న గ్రూపులను శుద్ధిచేసి, నూతన తరహాలో సైనికీకరించబడిన మార్క్సిస్టు – లెనినిస్టు – మావోయిస్టు పార్టీగా, పార్టీని పునర్వ్యవస్థీకరించటాన్ని వాస్తవం చేశాడు. ప్రావీణ్యం కల్గిన ఆయన నాయకత్వంలో 1980 సం॥లో పెరూలో పార్టీ ప్రజాయుద్ధాన్ని ప్రారంభించింది. 1982లో నూతన అధికారాలతో ప్రజాకమిటీలను ఏర్పరిచింది. 1990లో బహిరంగ ప్రజాకమిటీల నేర్పరిచి ప్రజాయుద్ధం యొక్క వ్యూహాత్మక సమతుల్యతను సాధించింది. ఈ విధంగా లక్షలాదిమంది రైతాంగ, కార్మిక ప్రజాసమూహాలను సాయుధ పోరాటంలోకి సమీకరించి శత్రువుపై విజయాలను సాధించింది. ఈ క్రమమంతటా పార్టీలో ఆంతరంగికంగానూ, బాహ్యంగానూ రివిజనిజాన్ని చొరబడనీయకుండా పోరాటం సాగించింది. ఛైర్మన్ గంజాలో, గంజాలో ఆలోచనా విధానాన్ని మనకు అందించాడు. గొప్ప నాయకత్వపు పునాది ఇది. కమ్యూనిజం సాధించేవరకు పెరూ దేశ కార్మికవర్గానికి, ప్రజానీకానికి విజయాన్ని గ్యారంటీ చేసేది ఇదే. క్లుప్తంగా చెప్పాలంటే, ఆలోచన ఆచరణల సమ్మిళితమైన ఒక గొప్ప కమ్యూనిస్టు కామ్రేడ్ గంజాలో.

1992 సెప్టెంబర్ 24న ఆయన అరెస్టు తర్వాత, శత్రువు చేతుల్లో చిక్కి కూడా మరొక్కసారి, ఛైర్మన్ గంజాలో గొప్ప కమ్యూనిస్టు నాయకత్వపు తన స్థితిని చాటి చెప్పాడు. విజయంలాంటి ఈ ప్రతిస్పందనను గొప్ప విప్లవ విజయంగా మలిచాడు. ఆయన సాధికారమైన ఉపన్యాసంలో కమ్యూనిస్టులను, విప్లవకారులను ప్రజాశ్రేణులను – నిర్ధారిత పథకాల కనుగుణంగా ప్రజాయుద్ధాన్ని అభివృద్ధి చేయటంలో ముందుకు సాగాలని పిలుపునిచ్చాడు. పార్టీ చరిత్రలో ఈ ఉపన్యాసం ఓ మైలురాయిగా నిలిచిపోతుంది; విజయవంతంగా, శక్తివంతంగా ప్రపంచం ముందు ఓ యుద్ధ ఆయుధంలా ప్రకాశిస్తూ వుంటుంది.

ఛైర్మన్ గంజాలోకు అరుణారుణ నివాళులు.

మార్క్సిజం – లెనినిజం – మావోయిజం, గంజాలో ఆలోచనా విధానం వర్ధిల్లాలి

కమ్యూనిజం సాధించేదాకా ప్రజాయుద్ధం వర్ధిల్లాలి

**పెరూ పీపుల్స్ మూవ్‌మెంట్**
**2021 సెప్టెంబర్**

★★★★★